01ATP19FF_01ATP19FF.qxd 19-11-2022 PM 11:26 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 20 నవంబర్ 2022 పేజీలు : 04

# చంద్రబాబు ఖబడ్దార్..

- చంద్రబాబుకు మైండ్ దొబ్బింది
- నువ్వు నీ ఉత్త కుమారుడు, దత్త కుమారుడు కలిసినా జగన్‌మోహన్‌రెడ్డిని ఏమీ చేయలేరు
- చివరి రోజులు గుర్తుకొచ్చే గొంతు చించుకుని మాట్లాడుతున్నావ్
- చంద్రబాబుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 19 (ప్రభాతవార్త బ్యూరో)**

కర్నూల్ జిల్లా పర్యటనలో ప్రతిపక్ష చంద్రబాబు వ్యాఖ్యలు చూస్తుంటే టిడిపి తెలుగు దోపిడీ పార్టీ కాదు, తిట్లు దండకాల పార్టీ అని అర్థమవుతోందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికి మేలుచేస్తున్న వైఎస్ జగన్‌ను ఉద్దేశించి వాడు వీడు అని మాట్లాడుతున్నావంటే మైండు దొబ్బిందా చంద్రబాబూ కాటికి కాళ్లు చాపిన నీకు ఇవే చివరి ఎన్నికలు అన్నారు. అప్పటి దాకా వుంటావో లేదో కూడా తెలీదు, నోరు చించుకుని మాట్లాడుతూ లేని అనారోగ్యాలు తెచ్చుకుని పోతావేమో జాగ్రత్త బాబూ ఈ రకంగా జగన్ గురించి తిడుతుంటే ప్రజలు ఏమనుకుంటున్నారో ఒకసారి తెలుసుకో, చంద్రబాబు పని అయిపోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో 23 సీట్లు వచ్చాయి, ఇప్పుడు అవి కూడా రావు, ఎన్నో రోజులు ప్రజల్ని మోసం చేయలేననేది చంద్రబాబుకు తెలుసన్నారు. ఆయనకు చివరి రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు. చంద్రబాబు ఖబడ్దార్ నువ్వు నీ ఉత్త కుమారుడు, దత్త కుమారుడు అంతా కలిసి జగన్‌మోహన్‌రెడ్డి వెంట్రుకను కూడా పీకలేరని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడు లాంటి నాయకుడు ఈ రాష్ట్రానికి ప్రతిపక్ష నాయకుడిగా వుండడం, ఆయన ఎన్నిమార్లు మోసం చేసినా ఆయనకు ఒక నాయకునిలా బావించే తెలుగు దోపిడీ పార్టీ వుండడం, ఆ పార్టీ శ్రేణులు ఆయనకు మద్దతు ఇవ్వడం మన దౌర్భాగ్యం, చంద్రబాబు ఎన్‌టిఆర్‌ను మోసం చేశారన్నారు. ఆయన నుండి పార్టీని లాక్కున్నారన్నారు. సిఎం కుర్చీ లాక్కున్నారు ఇదే విషయాన్ని ఎన్‌టిఆర్ పలు సందర్భాల్లో అన్నారన్నారు. నేను సెల్‌ఫోన్ కనిపెట్టాననో నేను మైక్రోసాఫ్ట్ కనిపెట్టాననో నేనే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశానని చంద్రబాబు చెప్పిన ప్రతి సందర్భంలోను ఆయనపై ప్రతిపక్షపార్టీలు దుమ్మెత్తి పోశాయన్నారు. ప్రపంచ బ్యాంకు ఏజెంట్లు కమ్యూనిస్టులు అని చంద్రబాబు అన్నారు. అదే కమ్యూనిస్టులతో పాటు ప్రతిపక్షాలు కూడా చంద్రబాబు రైతు ద్రోహి అని అన్నాయని ఎమ్మెల్యే దోపుదుర్తి గుర్తుచేశారు. చంద్రబాబు ఒక ఊహాజనితమైన నాయకుడు, ఆయన నిజస్వరూపాన్ని తెలుసుకున్న రాష్ట్ర ప్రజలు 2004లో తరమికొట్టారు. శాంతి, సంక్షేమం, అభివృద్ధి అంటే ఎలా వుంటుందో వైఎస్‌ఆర్ చూపించారు. దురదృష్టవశాత్తు వైఎస్‌ఆర్ మృతి చెందిన తరువాత చంద్రబాబు అవసరం కాంగ్రెస్‌కు వచ్చింది. చంద్రబాబు సహకారంతో ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవడం, వైఎస్ జగన్‌పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడం జరిగింది. చంద్రబాబుకు వున్న 420 బుద్ధితో సోని యాగాంధీ మనసునే మార్చింటాడని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారనే పసిగట్టిన చంద్రబాబు రాష్ట్రాన్ని విడదీశారు. జగన్ సమైకా ్యంధ్ర కోసం ఉద్యమిస్తే చంద్రబాబు మాత్రం కాంగ్రెస్, టిఆర్‌ఎస్, బిజెపితో పోటీపడి రాష్ట్ర విభజనకు మద్దతు ఇచ్చారని ఎమ్మెల్యే ఆరోపించారు. 2014 ఎన్నికల ముందు దత్తపుత్రుడిని తయారు చేసుకుని ఆయనను వాడుకున్నాడు. ఈయనకు రైటర్, స్క్రిప్ట్, డైరెక్షన్, ప్రొడ్యూసర్ అంతా చంద్రబాబే. ఆయన డైరెక్షన్‌లోనే దత్తపుత్రుడు అప్పుడప్పుడు బయటకు వచ్చి మాట్లాడి వెళ్లిపోతుంటాడు. ఎన్నికల ముందు పసుపు కుంకుమ పేరుతో మహిళలను మోసగించారు. 2014లో అలివిగాని 600 హామీలు ఇచ్చి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడు. హామీలు అమలు చేయకుండా తాను 420 అని మరోమారు నిరూపించుకున్నాడని ఎమ్మెల్యే విమర్శించారు. కాపులను అణిచివేసిన చంద్రబాబునాయుడు పట్ల కాపులు తీవ్రంగా వ ్యతిరేకిస్తున్నారని తెలిసి 2019 ఎన్నికల్లో దత్తపుత్రుడితో విడిగా పోటీ చేయించారు. ఎందుకంటే ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు జగన్‌కు పడకుండా దత్తపుత్రునికి పడితే తాను లాభపడతాననేది చంద్రబాబు దురాలోచనన్నారు. రాయలసీమ టిడిపి నాయకులకు చంద్రబాబును అడిగే ధైర్యంలేదని రాయలసీమ అన్యాయం జరుగుతున్నా నోరు మెదపటంలేదని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. ఈ సమావేశంలో వైసిపి నేతలు నాగేశ్వరరెడ్డి, బోయ రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ వైద్యం

- పాలనలో నూతన ఒరవడి సృష్టించిన సీఎం
- ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలి
- మాప్రభుత్వంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత
- ఎమ్మెల్యే అనంత,ఎంపి రంగయ్య,నగర్ మేయర్



పట్టణ ఆరోగ్య కేంద్రాలను ప్రారంబిస్తున్న ఎంపి,ఎమ్మెల్యే

**అనంతపురం నవంబర్ 19 ప్రబాతవార్త బ్యూరో**

పరిపాలనలో నూతన ఒరవడిని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సృష్టించారు ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని మరింతచేరువ చేయడానికి వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను అందుబాటులో తెచ్చామని అనంతపురం ఎమ్మెల్యే అనంతవెంకటరెడ్డి అన్నారు. శనివారం నగరంలోని బుడ్డప్ప నగర్, రెండవరోడ్డు, ఆదిమూర్తినగలలో మూడు వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రాలను ఆయనతోపాటు ఎంపి తలారి రంగయ్య, నగర్‌మేయర్ మహమ్మద్‌వసీం కలసి ప్రారంబించారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతు ప్రజల కనీస అవసరాలు తీర్చడమే లక్షంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగా వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. నాడు-నేడు కింద ఈ రెండు వ్యవస్థల్లో మార్పునకు శ్రీకారం చుడితే ప్రతిపక్షాలు విమర్శలు చేశారని గుర్తుచేశారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్ని భర్తీచేస్తామన్నారు. పేదవాడికి కూడ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని చేరువచేసే ఘనత తమ ప్రభుత్వనిదే. ప్రస్తుతం ప్రారంభించిన వైఎస్ఆర్ పట్టణ ఆరోగ్యకేంద్రాల్లో 65 రకాల వైద్యపరిక్షలను అందుబాటులోకి తెచ్చామన్నారు. గతంలో ఉదయం 9 గంటలనుండి సాయిత్రం 5 గంటలవరకు మాత్రమే వైద్యసిబ్బంది అందుబాటులో ఉండేవారు నేడు ఉదయం 8 గంటలనుండి రాత్రి 8 గంటలవరకు అందు బాటులో ఉంటారన్నారు. పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణప్రాంతాల్లో కూడ వైఎస్ఆర్ క్లీనిక్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇప్పటి నుండి 3225 వైద్య చిక్సిలకు ఆరోగ్యశ్రీ కింద సేవలు అందిస్తున్నమన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉండడం వలనే మూడేళ్ళలో మార్పు సాద్యమైయిందన్నారు. వైసిపి అదికారంలోకి వచ్చాక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంబించామన్నారు. ప్రజల జీవన ప్రమానాలు మెరుగుపర్చే దిశగా తమ ప్రభుత్వం అడుగు వేస్తుందన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గం లోనూ లేని విధంగా ఇక్కడ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో వారితోపాటు మునిసిపాల్ రీజనల్ డైరెక్టర్‌పివివిఎస్ మూర్తి, కమిషనర్ భాగ్యలక్ష్మి, ఇన్‌చార్జి డిఎంహెచ్చ్ఓ డాకోటర్ యుగందర్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయ భాస్కర్‌రెడ్డి, ఆయాడివిజన్ల కార్పరేటర్లు మీనాక్షి, చంద్రమోహన్‌రెడ్డి, హసీనా, ముంతాజ్‌బేగమ్, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు విభజనకు సహకరించండి

- ప్రిన్సిపుల్ జిల్లా జడ్జి శ్రీనివాస్



కలెక్టర్లతో చర్చిస్తున్న ప్రిన్సిపుల్ జిల్లా జడ్జి శ్రీనివాస్

**అనంతపురం, నవంబర్ 19, ప్రభాతవార్త బ్యూరో**

జిల్లా కోర్టు విభనకు అనంతపురం, సత్యసాయి జిల్లాల కలెక్టర్‌లు నాగలక్ష్మి, బసంత్‌కుమార్‌లు సహకరించాలని అనంతపురం ప్రిన్సిపుల్ జిల్లా జడ్జి శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంలో శనివారం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని ప్రిన్సిపుల్ జడ్జి చాంబర్‌లో ఇరువురు కలెక్టర్లతో పాటు ఎస్పీలు పక్కీరప్ప, రాహుల్‌దేవ్‌సింగ్‌లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్జి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానంగా ప్రజలకు న్యాయసేవలు అందాలంటే భవనాల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ చేపట్టాలన్నారు. స్థల సేకరణలో ఆలస్యానికి కారణమవుతున్న భూ వివాదాలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో పట్టుబడిన మాదకద్రవ్యాలను సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం బద్రపరచాలని ఎస్పీలను ఆదేశించారు.

**అడ్వకేట్ గుమస్తాలకు ఇల్ల పట్టాలు అందించేందుకు కృషి చేస్తా : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి**

ఇల్ల పట్టాలకు అర్హత కలిగిన అడ్వకేట్ గుమస్తాలు దరఖాస్తు చేసుకున్న 90 రోజుల్లోనే ఇల్ల పట్టాలు మంజూరు చేస్తామని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన గుమస్తాలు, జిల్లా కోర్టు ఉదో ్యగులు కలెక్టర్‌ను కలిసి తమకు ఇల్ల పట్టాలు, స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు స్పందించి వారి వద్ద నుండి అర్జీలు స్వీకరించి ఒకే ప్రాంతంలో ఇల్ల పట్టాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# పేదరికాన్ని పారద్రోలటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం

## దేశంలో యాచకులు లేని రోజు నిజమైన స్వాతంత్ర్యం సిద్దిస్తుంది - టిపిపి సినియర్ నేత, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ





యాచకులకు, చిన్నారులకు దుస్తులు, పండ్లు అందజేస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి

**పామిడి, నవంబర్ 19 ప్రభాతవార్త**

నిరుపేదాన్ని పారద్రోలటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలుగు దేశంపార్టీ సీనియర్ నేత, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పేర్కొన్నారు. సామాజికసేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తింగా విస్తరిం పజేసిన టిడిపి సీనియర్ నేత, పిజేఆర్ ట్రస్టు వ్యవ స్థాపకులు పెరు మాళ్ళ జీవానందరెడ్డి శని వారం జిల్లా కేంద్రంలోని శ్రీకంఠం సర్కిల్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు ఉన్నటుంటి యా చకులకు దుస్తులు, పండ్లను పంపిణీ చేశారు. సమాజం లో విలువలతో జీవించటం చాలా అవసరమని జీవితంలో ఎంత సంసాదించాం అన్నది ము ఖ్యం కాదని సంపా దించిన దానిలో కొంత దేవుని సేవకు, నిరుపేదలను ఆదుకో వటానికి విని యోగించటం ద్వార పరమశివుని కృఫ మనపై కొంత వరకైనా ఉంటుందని తెలియజేస్తూ తోటి వారికి తోడ్పాటును అందించి నప్పుడే మానవ జన్మకు సార్థకం ఏర్పడుతుందన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాప్ర యోజ నాల కోసం పిజేఆర్ ట్రస్టు సేవా కార్యక్రమాలను చేపడుతూ ఆపదలో ఉన్నవారికి ఎళ్ళవేలలా అండగా ఉంటుందన్నారు. ప్రతి మనిషిలో దాగున్న నైపుణ్యాన్ని వెలికితీసి వారిని సేవా మార్గం వైపు నడిపి స్తూ ప్రజాశ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. నా జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి శనివారం ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని చేపడుతా మని అందు లోబాగంగానే ఇక్కడి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలోని వృద్ధులు, అనాదలకు దుస్తులు, పండ్లు అందజేశామని వెల్లడించిన పెరుమా ళ్ళ జీవానందరెడ్డి అక్కడి చిన్నారులు, వృద్దులతో కొద్దిసేపు ఆప్యాయంగా గడిపటంతో వారంతా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్య క్రమ ంలో తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు రాజారెడ్డి, సుంకిరెడ్డి, ఆదిశేషు, రాజేష్, చిరు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్‌కు దూరమైన కావేరిసముద్రం

# అన్ని గ్రామాలకు ఆదర్శం

-రాష్ట్ర మానవహక్కుల కమీషన్ చైర్‌పర్సన్ జస్టిస్ సీతారామమూర్తి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మానవహక్కుల కమీషన్ చైర్‌పర్సన్ జస్టిస్ సీతారామమూర్తి

**తాడిపత్రిరూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త**

ఫ్యాక్షన్‌తో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు తాడిపత్రి మండలంలోని కావేరిసముద్రం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని జీరో ఫ్యాక్షన్ గ్రామాలుగా నిలవాలని రాష్ట్ర మానవహక్కుల కమీషన్ చైర్‌పర్సన్ జస్టిస్ సీతారా మమూర్తి పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలంలోని భోగసముద్రం, కావేరిసముద్రం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర బ్ంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లడుతూ రామలసీమలో మానవ హక్కులను హరించడంలో ప్రధాన పాత్ర పోషించిన ఫ్యాక్షన్‌ను ప్రజలంతా మంచి మనసుతో ముందుకు వచ్చి రూపుమాపాలని కోరారు. ఫ్యాక్షన్ లేని గ్రామాలు చూడాలంటే శాంతి కోరుకునే మనస్తత్వంతో పాటు నిబద్ధతతో పనిచేసే అధికారుల సహకారం అవసరమన్నారు. అదేవిధంగా మానవ హక్కుల కమీషన్ విధులు, కమీషన్‌ను సంప్రదించే విధానాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి వుండాలన్నారు. అదేవిధంగా కావేరిసముద్రంలో ఎంపి యుపి పాఠశాలను తనిఖీ చేసి పిల్లలకు స్టేషనరీ సామాగ్రి అందచేశారు. పిల్లలంతా ఒక లక్ష ్యం నిర్దేశించుకుని లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. అంతకుముందు భోగసముద్రం గ్రామ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల కమీషన్ మెంబర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ మునివేలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సేవే లక్ష్యం...కొలువే మార్గం

- ఆడపిల్ల ఇంటికి పరిమితం కారాదు
- చదువుకుంటేనే ఉన్నత స్థానాలకు..
మగవాళ్లకు దీటుగా రాణించాలి
- వార్త ప్రత్యేక ఇంటర్వ్యూలో డీబీసీడబ్ల్యూఓ సిద్దుల నిర్మలజ్యోతి





బీసీ హాస్టల్ విద్యార్థులతో డీబీసీడబ్ల్యూఓ సిద్దుల నిర్మలజ్యోతి

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త**

ఆడపిల్ల ఇంటికే పరిమితం కారాదు. ప్రోత్సా హం ఉంటే చాలు అనుకున్నది సాధించగలరు. ఉన్నత శిఖరాలకు చేరుకుని మగవాళ్లకు దీటుగా రాణించగలరు అని నిరూపిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ అధికారి (డీబీసీడబ్ల్యూఓ) సిద్దుల నిర్మలజ్యోతి. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగంలో చేరానని చెబుతున్నారు. సేవలోనే సంతృప్తి ఉందని అంటున్నారు. ప్రభాత వార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలపై ముచ్చటించారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...

### కుటుంబ నేపథ్యం..

మాది గుంటూరు. అమ్మ టి.లీలావతి (రిటైర్డ్ హెడ్‌నర్స్), నాన్న ఎస్.ప్రేమరావ్ (లెక్చరర్). నలుగురు పిల్లలం. అందులో నేను రెండో సంతానం. చెల్లి తెనాలిలో డిప్యూటీ తహసీల్దార్‌గా, తమ్ముడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. చిన్న చెల్లెలు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతోంది.

### చదువంతా గుంటూరులోనే...

గుంటూరులోని సెయింట్ జోసెఫ్ గర్ల్స్ స్కూల్‌లో ఒకటి నుంచి పదో తరగతి వరకు చదివాను. ఇంటర్ వికాస్ కాలేజీ, డిగ్రీ ఏసీ కాలేజీ, పీజీ (ఎమ్మెస్సీ) విజ్ఞాన్ యూనివర్సిటీలో పూర్తి చేశాను.

### అమ్మ ప్రోత్సాహంతో...

ఆడపిల్లలు ఇంటికే పరిమితం కాకూడదు. బాగా చదువుకోవాలని ఎప్పుడూ చెప్తుండేది. అలా నేను చదువు పూర్తి చేసిన తర్వాత అమ్మ ప్రోత్సాహంతోనే హైదరాబాద్‌లోని ఆర్.సి.రెడ్డి కోచింగ్ సెంటర్‌లో గ్రూప్-1 కోసం మూడేళ్ల కోచింగ్ తీసుకున్నాను.

### ఆర్డీఓ కావాలన్నదే నా లక్ష్యం....

ప్రజలకు సేవ చేయాలని.. అందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) కావాలని లక్ష్యం పెట్టుకున్నాను. ఇప్పటికి మూడుసార్లు గ్రూప్-1 పరీక్షలు రాశాను. మొదటిసారి 2012లో ఎంపీడీఓ పోస్టు వచ్చింది. రెండోసారి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి 2018లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి (డీబీసీడబ్ల్యూఓ)గా ఎంపికయ్యాను. మూడోసారి ఇంటర్వ్యూ వరకు మాత్రమే వెళ్లాను. అయినా నా ప్రయత్నం మానుకోలేదు. ఆర్డీఓ పోస్టు సాధించి తీరుతా.

### విధి నిర్వహణలో సంతప్తి మరచిపోలేను...

2012లో ఎంపీడీఓగా ఎంపికైన తర్వాత మొదటిసారి శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాలి మండలంలో జాయిన్ అయ్యాను. ఆ తర్వాత ప్రకాశం జిల్లా కంభం మండలంలో పనిచేశాను. పార్టీలకు అతీతంగా అర్హులైన వృద్ధులకు పింఛన్లు మంజూరు చేశాను. ఉపాధి హామీ పనులు కల్పించినప్పుడు నాకు సంతృప్తి కలిగింది. కడపలో డీబీసీడబ్ల్యూఓగా పనిచేస్తున్నప్పుడు కరోనా సమయంలో నోడల్ ఆఫీసర్‌గా రోగులకు సేవలందించడం చాలా సంతోషాన్నిచ్చింది. అలాగే లేపాక్షి బీసీ గర్ల్స్ హాస్టల్లో మోటార్ ఏర్పాటుకు సహాయం చేశాను. మడకశిర బీసీ గర్ల్స్ హాస్టల్లో వర్షం వచ్చినప్పుడు పైకప్పు కారుతుంటే పైన ఫ్లోరింగ్ వేయించాను.

### మాది ప్రేమ వివాహం...

నేను గ్రూప్-1 కోచింగ్ తీసుకునే సమయంలో నా ఫ్రెండ్ ద్వారా ఎస్.సురేష్‌కుమార్ పరిచయమయ్యారు. అలా పరిచయం కాస్తా ప్రేమగా మారింది. 2020లో ప్రేమ వివాహం చేసుకున్నాము. మాకు తొమ్మిది నెలల కూతురు ఉంది. నా భర్త హైదరాబాద్‌లోని బేగంపేట ఐసీఐసీఐ బ్రాంచ్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

### ఆరు నెలల క్రితం నూతన జిల్లాకు...

2018లో గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికై డీబీసీడబ్ల్యూఓగా ఎంపికై కడపలో జాయిన్ అయ్యాను. 2021 సంవత్సరం వరకు పని చేశాను. ఆ తర్వాత కొన్ని నెలలు సెలవుపై వెళ్లి కొత్త జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో ఈ ఏడాది మే 15న శ్రీసత్యసాయి జిల్లాకు బదిలీపై వచ్చాను.

### అమ్మ కళ్లలో ఆనందబాష్పాలు...

నేను చదివిన చదువుకు ప్రభుత్వ ఉద్యోగం ఏదో ఒకటి వస్తుందని అమ్మ అనుకుంది. ఎంపీడీఓగా, డీబీసీడబ్ల్యూఓ ఉద్యోగాలు వచ్చినప్పుడు మా అమ్మ చాలా సంతోషపడింది. గెజిటెడ్ ఆఫీసర్ హోదాలో నన్ను చూస్తానని ఊహించలేదని అమ్మ ఆనందబాష్పాలు రాల్చింది.

### పట్టుదలతో ఏదైనా సాధ్యమే...

ఉద్యోగమైనా.. చదువైనా..ఏదైనా పట్టుదలతో సాధించవచ్చు. అమ్మాయిలు అబ్బాయిలతో సమానంగా రాణించాలి. చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రణాళిక ప్రకారం చదివితే లక్ష్యాన్ని చేరుకోవడం సులువే. అవకాశాలు లేవని నిరాశ పడరాదు. ఉన్న అవకాశాలనే మనకు అనుకూలంగా మలచుకుని లక్ష్యం వైపు అడుగులు వేయాలి. మొదట మనపై మనకు నమ్మకం ఉండాలి. అప్పుడే అనుకున్నది సాధించగలం.

# తేదేపా విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత



విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, నవంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన తేదేపా విస్తృస్థాయి సమావేశంలో మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. అదేవిధంగా తేదేపా ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రత్యేకంగా ఇదేం కర్మ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్బంగా జిల్లా తేదేపా నాయకులతో కలిసి మాజీ మంత్రి పరిటాల సునీత పాల్గొన్నారు.



## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

రొద్దం, నవంబర్ 1 ప్రభాతవార్త



బహుమతులు అందిస్తున్న సర్పంచ్, ఎంపిపి

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రొద్దం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి హెచ్. నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ముగింపు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గ్రామ సర్పంచ్ స్వరూ, ఎంపిపి చంద్రశేఖర్, తహాశీల్దార్ అనంతచారి, ఎంపిడిఓ రాబర్ట్ విల్సన్ హాజరైయ్యారు. వీరితోపాటు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు కిష్టప్ప, టీచ్ కాన్వేంట్ ప్రధానోపాధ్యాయుడు ఆర్కే తిమ్మారెడ్డి గ్రామ ప్రజలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రంథాలయంలో వివిధ పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ స్వరూప. ఎంపిపి చంద్రశేఖర్‌లు బహుమతులు ప్రధానం చేసి గ్రంథాలయ అధికారికి శాలువతో సత్కరించారు. అనంతరం గ్రంథాలయంలో కూర్చోవడానికి ఫర్నిచర్ నిమిత్తం ఉపాధ్యాయులు కిష్టప్ప రూ. రెండువేల ఆర్థియ చేయూత అందించారు. అలాగే టీచ్ కాన్వెంట్ తిమ్మారెడ్డి టేబుల్‌ను అందజేశారు.

## ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ఇళ్లు మంజూరు



గృహ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

రొద్దం, నవంబర్ 19 ప్రభాతవార్త

రొద్దం మండల పరిధిలోని ఎం. కొత్తపల్లిలో ప్రధాన మంత్రి అవాజ్ యోజన కింద మంజూరు అయిన ఇళ్ల నిర్మాణపు పనులు నిమిత్తం శనివారం భూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి. నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ అనంతచారి, ఎంపిడిఓ జాన్ విలసన్, హైసింగ్‌ఏఈ ఖాజాఉద్దీన్, నజీర్, బాషా, యంపిటిసి వీరేష్, సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

అమరాపురం, నవంబర్ 19 ప్రభాతవార్త



బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

అమరాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కార్యదర్శి ఆదేశాల మేరకు గ్రంథాలయ అధికారి సి. ఇబ్రహీం ఆధ్వర్యంలో 55వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం అమరాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు వారోత్సవాల్లో భాగంగా వ్యాచ రచన పోటీలు , ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్‌వి. రమేష్ సమక్షంలో గ్రంథాలయ అధికారి ఇబ్రహీంలు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయం పాఠకులకు జ్ఞాన బండారాలు అందిస్తాయని.. యువత ఉన్నత చదువులు చదవడానికి మంచి పుస్తకాలను ప్రభుత్వం అందుబాటులో తీసుకోచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సుందర్‌రాజు, గౌడన కుంట బిడిసి నిర్వాహకులు వీరకేతరాయ, కిశోర్ సిబ్బంది నాగరాజు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలపై ఎస్ఐకు ఫిర్యాదు



ఎస్ఐకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

అమరాపురం, నవంబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని నిద్రగట్ట గ్రామానికి చెందిన నటరాజ్ అనే వ్యక్తి వైఎస్ఆర్ జలకళలో కూడా చేతి వాటం ..సిగ్గు.. సిగ్గు బ్రతకడం కన్నా చావడం మేలు అనే పేస్ బుక్ నందు మడకశిర ఎమ్మెల్యే డా. తిప్పేస్వామిపై అణుచిత వ్యాక్యలు.. నిరాధారమైనటువంటి అంశాలను పేస్ బుక్‌లో ఆప్‌లోడ్ చేయడం జరిగిందని.. స్థానిక వైకాపా నాయకులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు నారాయణ, ప్రసాద్, పిఆర్ నరసింహామూర్తి, తిప్పేస్వామి, ఎంపిటిసి హనుమంతరాయ, చిక్కన్న డీలర్ శివకుమార్, మంజు, ఈరన్న, తిమ్మన్న తదితరులతోపాటు స్థానిక నాయకులు ఎస్ఐ వెంకటేశ్వర్లుకు వలసలో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

అమరాపురం, నవంబర్ 19 ప్రభాతవార్త




హాస్టల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

మండల పరిధిలోని ఎస్సీ బాలుర హాస్టల్ నందు సుధీర్ అభిమానులు బాబు, మధన్, శివ, సురేష్, మహేంద్ర తదితరులు విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామాగ్రిణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తొలి చిత్రం గాలోడు చిత్రంలో నటించిన సుధీర్ భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉత్తమ నటుడుగా రాణించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు.

## పోరుబాట గోడపత్రికలు విడుదల



మాట్లాడుతున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

పెనుకొండ నవంబర్19 ప్రభాతవార్త

టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న సంక్షేమ హస్టల్ల పోరుబాట కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను శనివారం నాయకులు విడుదల చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షుఉ కురుబ జగదీష్,పెనుకొండ అసెంబ్లీ అధ్యక్షులు పార్థుయాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేంద్ర, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బోయ హరికృష్ణ, వినయ్‌బాబు, వెంకటాపురం అభి, కే.హరిష్, ఇర్షాద్, బాబుతారక్, అభిషేక్, యుగంధర్, సాయికిరణ్, నరేష్, షబ్బీర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీని పరిశీలించిన అధికారులు

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త



జగనన్న కాలనీని పరిశీలిస్తున్న అధికారులు

మండల కేంద్రం లేపాక్షిలోని కెజిబివి సమీపంలోని జగనన్న కాలనీని మండల అధికారులు శనివారం పరిశీలించారు. ప్రతి శనివారం హౌసింగ్ డే సందర్భంగా కాలనీలో ఎంత మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలను ఇచ్చారు, అందులో ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి, మిగిలిన ఇంటి నిర్మాణాలు ఏ దశలో వున్నాయి అన్న విషయాలపై అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాబు, ఎంపిడిఓ నరసింహనాయుడు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఎఇ వాసంతి, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీర్ హనుమేనాయక్, ట్రాన్స్‌కో ఎఇ వెంకటేశ్వర్లు, ఎపిఓ జ్యోతి, ఎపిఎం జయచంద్ర, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



విద్యార్థులకు బహుమతులు అందచేసిన దృశ్యం

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక గ్రంథాలయ అధికారి జయసింహ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఓరియంటల్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు వా వ్యసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు, చిన్నపిల్లలకు సంబంధించి పుస్తకాలు వున్నాయని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో శివలింగప్ప, విశక్, ఖుషిద్‌బేగం, పాఠశాల కమిటీచైర్మన్ శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలందరికి ఎన్‌టిఆర్ వైద్యసేవలు



వైద్యశిబిరానికి హాజరైన వారు

లేపాక్షి, నవంబర్ 19 ప్రభాతవార్త

హిందూపురం నియోజకవర్గం ప్రజలందరికి ఎన్‌టిఆర్ వైద్యసేవలు అందించడమే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రధాన లక్ష్యమని లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ జయప్ప పేర్కొన్నారు. శనివారం మండలంలోని మైదుగోళం గ్రామంలో ఎన్‌టిఆర్ వైద్య ఆరోగ్య రథం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య రథం వైద్యాధికారి ఆదేశ్‌బాబు మాట్లాడుతూ గ్రామంలో దాదాపు వంద మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామచంద్రారెడ్డి, నాయకులు మూర్తి, ముబారక్, గోపాల్‌రెడ్డి, రహమాన్‌బాష, ఆదినారాయణప్ప, క్రిష్టప్ప పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో మహిళా దినోత్సవం

చిలమత్తూరు, నవంబర్ 19 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రంథాలయం లో గ్రంథాలయ అధికారి వల్లి కాంచన ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమంలో పాలుపంచుకున్న వీరవనితలు, ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీనాయుడు గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం భారతి, హౌసింగ్ ఎఇ రాజేంద్ర, మహిళా ఆలిమేటర్స్, సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార సంఘం వార్షికోత్సవాలు

చిలమత్తూరు, నవంబర్ 19 ప్రభాతవార్త



వార్షికోత్సవాల్లో పాల్గొన్న దృశ్యం

మండలంలోని కోడూరు ప్రాథమిక సహకార సంఘం 69వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. సంఘం చైర్ పర్సన్ సమక్షంలో నరసింహారెడ్డి, సంఘం డైరెక్టర్లు, సంఘం సిఇఓ నరేంద్రకుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సంఘం చైర్ పర్సన్ మాట్లాడుతూ సం ఘం క్రాప్ రుణాలు విరివిగా ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే బ్రాంచ్‌లో కొత్తగా మోటర్‌సైకిళ్లకు,హౌసింగ్‌కు లోన్లు ఇస్తారని రైతులకు తెలియచేశారు.

## ఆటోనగర్‌లో గడపగడపకు..

హిందూపురం టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపల్ 13వవార్డులోని ఆటోనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని ఎంఎల్‌సి ఇక్బాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని పథకాలు అందుతున్నాయా వాటి అమలులో ఏమైనా సమస్యలు వున్నాయా అంటూ ఆరా తీస్తూ వార్డులోని సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



గడపగడపలో పాల్గొన్న ఎంఎల్‌సి

## ఇంటి నిర్మాణాలపై అపోహవద్దు



జగన్న కాలనీలో పర్యటిస్తున్న అధికారులు

బత్తలపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త

ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న లే అవుట్ కాలనీలో నిర్మించుకునే గృహాలకు బిల్లులు రావనే అపోహను విడనాడి త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఓ సాయి మనోర్‌లు లబ్ధిదారులకు సూచించారు. శనివారం మండలకేంద్రంలోని జగనన్న లేఅవుట్‌లలో ఆవాజ్ దినోత్సవంలో భాగంగా హౌసింగ్ ఏఈ రాజశేఖర్, ట్రాన్స్ కో ఏఈ శివయ్యలతో కలసి వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న లే అవుట్‌లను చూస్తుంటే ఒక గ్రామం ఏర్పడినట్లు వుందన్నారు. అందరూ త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. అయితే ఇంటి బిల్లులు మంజూరు కావడం లేదని కొందరు లబ్ధిదారులు వారి దృష్టికి తీసుకురాగా అవన్ని అపోహలేనని, వాటిని నమ్మవద్దన్నారు. పూర్తయ్యిన ఇంటికి మొత్తం అమౌంటు వస్తుందన్నారు. కాలనీలో కరెంటు లేక సామాన్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళుతున్నారని తెలపగా, సమస్యను వారు ఎంఎల్‌ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ట్రాన్ కో ఏఈ శివయ్యకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎంఎల్‌ఏ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు రవికాంత్‌రెడ్డి, భరద్వాజనాయుడు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళలకు స్ఫూర్తి ఇందిరాగాంధీ

బత్తలపల్లి, నవంబర్ 19 ప్రభాతవార్త



ఇందిరాగంధీకి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రతి మహిళకు దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ స్ఫూర్తి కావాలని గ్రంథాలయ అధికారిణి రాజేశ్వరి పేర్కొన్నారు. శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక గ్రంథాలయంలో దివంగత ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో దిశ చట్టం, మహిళా సాధికారతపైన చర్చ నిర్వహించారు. మహిళలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నారని, ఇందిరాగాంధీ రాజకీయాలలో రాణించిన తీరు స్ఫూర్తి కావాలన్నారు. మహిళలు, విద్యార్థినులు దిశ చట్టంపై అవగాహన కలిగివుండాలన్నారు. అంతకు ముందు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బాధితునికి రజకసంఘం ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న రజక సంఘంనాయకులు దృశ్యం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని ఎనుములపల్లికి చెందిన రజక నాగరాజుకు రజక సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందించారు. శనివారం ఆ సంఘం నాయకులు ఆయన గ్రామానికి వెళ్ళి పరామర్శించి రూ.25 వేలను కుటుంబానికి అందజేశారు. నాగరాజు ఇటీవల ప్రమాదవశాత్తు ట్రాక్టర్ క్రింద పడి గాయపడ్డాడు. వెన్నుపూస దెబ్బతిన్న ఆయనకు మెరుగైన చికిత్స కోసం ఈ నగదు అందించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రజకుడైన నాగరాజును సంఘం ఆదుకోవాలని భావించి ఈ సహాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాపనపల్లి శివప్ప, రాష్ట్ర కార్యదర్శి ఆంజనేయులు, రజక సాధికారిక డైరెక్టర్ రామచంద్ర, ఉమ్మడి జిల్లాల కార్యదర్శి ఆంబులెన్స్ రమేష్, నాయకులు శ్రీనివాసులు, శివశంకర్, నారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

- అన్నప్రసాద వితరణగా దేవాలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు

గుంతకల్లు, నవంబర్ 19 ప్రభాతవార్త



శ్రీ లక్ష్మీనారాయణస్వామివారి నూతన దేవాలయంలో ప్రత్యేక పూజల దృశ్యం

గుంతకల్లు పట్టణంకు చెందిన తలారి పరశురామ్ నేతృత్వంలో టిపిఆర్ ట్రస్ట్ సభ్యులు సంయుక్త సేవలతో కసాపురం - దోసలుడికి గ్రామ రహదారి మార్గంలో నూతనంగా శ్రీ లక్ష్మీనారాయణస్వామి వారి రాతిదేవాలయం నిర్మాణం పనులను వేగవంతంగా జరుగుతున్నాయి. ఈక్రమంలో శ్రీవారి దేవస్థానం నిర్మాణంలో దేవస్థానం స్థలపురాణం చాలా ఆమోదయోగ్యకరంగా ఉందని భక్తుల పాలిట వరంగా శ్రీవారి ఆలయం అభివృద్ధిగా ఉంటుందని పలువురు మహనీయులు పేర్కొంటుండటం గమనార్హం. దేవాలయ ధర్మకర్తగా తలారి పరశురామ్ నేతృత్వంలో చేపట్టిన ఆలయ నిర్మాణం పనుల నిర్వహణతో పాటు పలు విశేష పూజా కార్యక్రమాల నిర్వహణతో భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆలయంలో పలు పూజలను, విశేషంగా శ్రీవారి కళ్యాణోత్సవాల కార్యక్రమాలతో పనులు వేగవంతంగా చేపడుతున్నారు. ఈక్రమంలోనే కార్తీకమాసం పురస్కరించుకుని కార్తీక ఆఖరి శనివారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానం వేదపండితుడు రామక్రిష్ణ అవధాని నేతృత్వంలో శ్రీ ఆంజనేయ, శ్రీ అయ్యప్ప, శ్రీ భవాని, శివ ధీక్ష మాలదారులు ధీక్షాపరులచే భజనలు, భక్తి గీతాలాపన కీర్తనలుగా ప్రత్యేక పూజలను గావించారు. తదుపరి ధర్తకర్త ఆయా ధీక్షాపరులైన మాలధారులకు అన్న ప్రసాద వినియోగం సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణంలోని పురప్రముఖులు పలువురు పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

హిందూపురం టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించిందని మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కోడెల వెంకటేశ్వరరావు తెలిపారు. రా ష్ట్ర ప్రభుత్వం ప్రతి శనివారం హౌసింగ్‌డే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించడంతో శనివారం కమీషనర్ సంబంధిత అధికారులతో కలిసి కొటిపి జగనన్న కాలనీని పరిశీలించారు. కమీషనర్ మాట్లాడుతూ జియో ట్యాగింగ్ పూర్తి చేసి నిర్మాణం పనులు వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, ట్రాన్స్‌కో అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమీషనర్ వెంకటేశ్వరరావు

## బ్యాంకు ద్వారా విస్తృత సేవలు అందించండి

-జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిరూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త



బ్యాంకు బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

ఐసిఐసిఐ బ్యాంకు ద్వారా ప్రజలకు విస్తృత సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి పట్టణంలోని జనరల్ ఆసుపత్రి ఎదురుగా కోటా కాంప్లెక్స్ నందు రీ మోడలింగ్ చేసిన ఐసిఐసిఐ బ్రాంచ్‌ను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ఐసిఐసిఐ బ్యాంకు జోనల్ హెడ్ హరీష్ బాబు తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన శ్రీసత్యసాయి జిల్లానందు బ్యాంకును ప్రారంభించడం సంతోషగా ఉందన్నారు. ఐసిఐసిఐ బ్యాంకు జోనల్ హెడ్ హరీష్ బాబు మాట్లాడూత, తమ బ్యాంకు ప్రారంభమయ్యేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ బ్యాంకు రీజనల్ హెడ్ మహమ్మద్ అలీ సయ్యద్, అనంతపురం మేయిన్ బ్రాంచ్ మేనేజర్ సురేష్‌కుమార్, స్థానిక ఐసిఐసిఐ బ్యాంకు మేనేజర్ పవన్‌కుమార్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమావేశం విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కురువ కులస్తులు

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), నవంబర్ 19, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని సాయిఅరామం నందు ఈ నెల 27వ తేదిన పార్టీలకు అతీతంగా త్వరలోనే కురుబల ఐక్యత సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి శ్రీ సత్యసాయి నూతన జిల్లాలోని 32 మండలాల్లో ఉన్న కురువ సోదరులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సామకోటి ఆదినారాయణ కోరారు. శనివారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని టిటిడి కల్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన కురువల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కురుబల ఐక్యతను చాటేలా ఐక్యతా సమావేశంలో కురుబలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆహ్వానం అందిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం కొత్తచెరువు మండలంలోని కురుబ కులస్తులు మాట్లాడుతూ, 27వ తేది సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సభలో ఐక్యతకు సంబంధించిన విషయాలు, జిల్లా మరియు మండల కమిటీల ఏర్పాటు దిశగా విద్యావంతులైన మేధావులు, వక్తలు సమావేశంలో ప్రసంగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తలమర్ల కమ్మన్న, అశ్వర్థనారాయణ, లక్ష్మీనారాయణ, లింగారెడ్డిపల్లి రామకృష్ణ, నారేపల్లి మాజీ సర్పంచ్ చంద్రాయుడు, ఎర్రబల్లి నాగేంద్ర, ఎర్రబల్లి బాబయ్య, అంగడి ప్రబాకర్, లోచర్ల బాబు, మటన్ ప్రసాద్, కురుబ ఆదినారాయణ, నారేపల్లి వెంకట శివయ్య, చెన్నకృష్ణ, పోతులకుంట జయచంద్ర, తదితర కురుబ కులస్తులు పాల్గొన్నారు.

## సత్యసాయి భక్తులకు టీషర్టులు వితరణ



టీషర్టుల పంపిణీ అనంతరం విద్యార్థులతో బృందచిత్రం

కొత్తచెరువు, నవంబర్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నన పాఠశాల విద్యార్థులకు భగవాన్ శ్రీసత్యసాయి బాబా 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని తలమర్ల గ్రామానికి చెందిన శ్రీసత్యసాయి భక్తుడు రమణారెడ్డి తన సొంత ఖర్చులతో బాబా లోగో ఉన్న తెల్ల టీషర్టులను పంపిణీ చేశారు. భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులతో తనవ వంతుగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు దాత తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చెన్నక్రిష్ణారెడ్డి, ఉపాధ్యాయ బృందం ఆయనను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మూడు రాజధానులతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

గోరంట్ల, నవంబర్ 19 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కర్నూల్ పర్యటనలో ఇష్టారాజ్యంగా పోలీసులు, వైసిపి నాయకులు, ముఖ్యమంత్రిపై అక్కసు వెల్లగక్కుతున్నారని వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గోరంట్ల పట్టణంలోన వైసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మాటలు చూస్తే ఓటమి భయం పట్టుకుని శుద్ధ పప్పు, దత్తపుత్రుడితో ఇష్టారాజ్యంగా మాట్లాడించడమే కాకుండా 40 ఏళ్ల రాజకీయ చరిత్ర మరిచి పోలీసు అధికారులు, లాయర్లపై చీదరించుకోవడం హాస్యాస్పదమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వికేంద్రీకరణలో భాగంగా రాయలసీమను అభివృద్ధి చేయడానికి శ్రీకారం చుట్టారని నువ్వు కూడా రాయలసీమ వాసివి అయి వుండి కూడా చంద్రబాబు వికేంద్రీకరణను వ్యతిరేకించడం ఆయన నీచ రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. మూడు ప్రాంతాలకు న్యాయం చేయాలన్న కోరిక చంద్రబాబుకు లేకపోవడం దుర్మార్గమన్నారు. న్యాయ రాజధాని అంటే హైకోర్టుతోపాటు జ్యుడిషియల్ అధికారాలున్న ఇతర సంస్థలు కూడా ఇందులో వుంటాయని తొలి రాజధాని అయిన కర్నూల్‌కు రాయలసీమకు వస్తాయని కర్నూల్‌లో న్యాయ రాజధాని అభివృద్ధి చేయడానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే 2024 ఎన్నికల్లో ఓటమి భయంతో తెలుగుదేశం పార్టీ పచ్చ నాయకులు బురదజల్లే ప్రయత్నాలు చేస్తూ చెప్పుకోవడానికి ఏమిలేక వికేంద్రీకరణ వ్యతిరేకిస్తున్నారని వారు పేర్కొన్నారు,. ఈ సమావేశంలో సర్పంచు సరోజానాగేనాయక్, వైస్‌సర్పంచు రాజారెడ్డి, ఎంపిపి ప్రమీల భర్త మూర్తి, వైస్ ఎంపిపిలు నాగభూషణంరెడ్డి, రామలక్ష్మమ్మ, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ బాష, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మినరసప్ప, మాజీ పట్టణ కన్వీరన్ మేదర శంకర, వార్డు సభ్యులు అతావుల్లా, నరసింహారెడ్డి (సమర), సుధాకర్, మల్లికార్జునరెడ్డి, ఓబులపతి, చిరంజీవి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి అయ్యప్పభక్తులకు అన్నదానం

హిందూపురం టౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని బెంగుళూరురోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయం సమీపంలో అన్నదాన భవన్‌లో ఆదివారం నుండి అయ్యప్పమాలదారులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు అన్నదాన కమిటీ పేర్కొంది. నేటి నుండి 41 రోజుల పాటు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మాలదారణ భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అన్నదానం కమిటీ పేర్కొంది.

# ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని సన్మానించిన ఆత్మకూరు రైతులు

ఆత్మకూరు నవంబర్ 19 ప్రభాతవార్త
రాప్తాడు నియోజవర్గంలో ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తోపుదుర్తి ట్రస్టు ద్వారా పేదరైతులకు ఉచిత బోర్లు వేయించడం జరుగుతుంది.అందులో భాగ ంగా ఆత్మకూరులో గల 21 మంది దళితరైతులకు ఉచిత బోర్లు వేయించగా 21 మంది రైతులకు బోర్లల్లో పుష్కలంగా నీరుపడ్డాయి.అందుకు కృతజ్ఞ తగా శనివారం ఆత్మకూరు ఎస్సీకాలనీ రైతులు రాప్తాడు నియోజకవర్గ ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి పూలమాలతో,శాలువాలతో సత్కారించారు. ఈ సంద ర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఇంతకు మునుపు ఎంత మంది ఎ ంఎల్ఎలు మారిన మాకు లబ్ధిచేకూర్చిన ఎంఎల్ఎలు లేరని తెలిపా రు.ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అధికారంలో లేకున్న 2008 సంవత్సరంలో ఆత్మ కూరులో గల ఎస్సీవాసులకు ఇంటి స్థలం లేనివారికి 200 మందికి ఇల్లు నిర్మించుకొనుటకు తను స్వంత ఖర్చులతో భూమిని కొని దళితులకు ఇంటి స్థలాలు ఇచ్చారని కొనియా డా రు.ఇప్పుడు తన ట్రస్టు ద్వారా ఉచిత బోర్లు వేసి మా భూ ములను సస్యశ్యామలం చేశా రని,మా కుటుంబాలను అభి వృద్ధి బాటులో నడిపిసు న్నారన్నారు. ముఖ్య మంత్రి ప్రవేశపెట్టిన పథకాల వల్ల మా కుటుం బాలకు కనీసం సంవ త్సరానికి 50 వేలు దాకా లబ్ధి పొందుతున్నామన్నారు. వీరే మాకు 30 సంవత్సరాల వరకు నాయకులుగా ఉండాలని హర్షించారు.


ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆత్మకూరు దళిత రైతులు

# ఫోర్జరీ కేసులో నిందితులు అరెస్ట్

అనంతపురం క్రైం, నవంబర్ 19 ప్రభాతవార్త
ఫోర్జరీ, నకిలీ పత్రాల ద్వారా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయించిన కేసులో నింది తులను శనివారం అరెస్ట్ చేసినట్లు అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్ సిఐ విజయ్ భాస్కర్ గౌడ్, ఎస్ఐ నబీ రసూల్ తెలిపారు.

**నిందితుల వివరాలు :** అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డుకు చెందిన సుధాకర్ అలియాస్ పులి, కనగానపల్లి మండలం తూము చెర్లకు చెందిన గుంతపల్లి సైపుల్లా, కర్నూల్ జిల్లా డోన్‌కు చెందిన కొవ్వూరు వేణుగోపాల్‌రెడ్డి అలియాస్ వేణు, అనంతపురంలోని కళ్యాణదుర్గం రోడ్డులోని విద్యారణ్య నగర్‌కు చెందిన దళవాయి గోవిందరాజులు అలియాస్ గోవిందు, దూదేకుల ఇబ్రహీం ఖలీల్, ఐదవ రోడ్డుకు చెందిన పల్లపు మారుతి ప్రసాద్ లను అరెస్ట్ చేశారు.

**ఫిర్యాదు...కేసు నమోదు :** కర్ణాటక రాష్ట్రం పావగడ తాలుకా వైఎన్ హోసకోట వాని డా.సిరిముల్లా రామచంద్రన్ చౌదయ్యకి స్థానిక కక్కలపల్లి గ్రామ పంచాయతీలోని నందమూరినగర్‌లో సర్వే నెం:25లో 4.75 సెంట్లు స్థలం వుంది. ఇతని ప్రమేయం లేకుండా కర్నూలు జిల్లా డోన్‌కు చెందిన కొవ్వూరు వేణుగోపాల్‌రెడ్డి పేరిట 6-5-2014న రిజిస్ట్రేషన్ అయ్యింది. తనకు జరిగిన మోసంపై న్యాయం చేయాలని ఫిర్యాదు ఇవ్వడంతో అనం తపురం రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

**అరెస్ట్ :** సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ నబీరసూల్, ఎం.వి.చలపతిలు విచారణ చేపట్టారు. రాబడిన పక్కా సమాచారంతో శుక్రవారం కొవ్వూరు వే ణుగోపాల్‌రెడ్డి అలియాస్ వేణును, శనివారం మిగితా వారిని అరెస్ట్ చేశారు.

**నకిలీ పత్రాల తయారీ చేయించి ఫోర్జరీ :** ఈ మోసం, ఫోర్జరీలో అనంతపురంకు చెం దిన రియల్ ఎస్టేట్ బ్రోకర్ దళ వాయి గోవిందరాజులు అలి యాస్ గోవిందు కీలకంగా వ్యవ హరించాడు. వేణుగోపా ల్‌రెడ్డి ఆర్థిక సమస్యలు తీర్చడం కోసం ఒక లక్ష తీసుకుని ఇంటి ప్లాటు నకలు డాక్యుమెంట్‌ను తీసుకు న్నాడు. సుధాకర్ అలియాస్ పులీ అసలైన ఓనరులాగా నకిలీ ఓటరు ఐటిని నెట్ సెంటర్ యజమాని ఖలీల్ ద్వారా తయారు చేయించాడు. డాక్యుమెంట్ రైటర్ పల్లపు మారుతి ప్రసాద్‌కు విషయం వివరంగా తెలిపి, నకిలీ ఓటరు ఐడి ద్వారా సుధాకర్‌ను ప్లాటుకు చెందిన అసలు ఓనరుగా చూపుతూ 6- 5-2014న అనంతపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేయిం చాడు. సాక్షులుగా గోవిందురాజులుకు తెలిసిన వ్యక్తులు సైపుల్లా, సునీల్ కుమార్‌ల చేత సంత కాలు చేయించాడు. ఈ రిజిస్ట్రేషన్‌కు దోహద పడిన వీరందరికీ కలిపి రూ.60 వేలు వరకు పంచాడు. మిగితా రూ.40 వేలు తాను తీసు కున్నాడు.


నిందితులను చూపుతున్న సిఐ విజయ్ భాస్కర్‌గౌడ్, ఎస్ఐ నబీరసూల్

**మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు : సిఐ** ఫోర్జరీ, నకిలీ పత్రాలు సృ ష్టించి ఇతరుల ఆస్తులు కొట్టేయాలనుకుంటే కటకటాల పాలు కావాల్సిందేనని అనంతపురం రూరల్ సిఐ హెచ్చరించారు. తాత్కాలికంగా వచ్చే డబ్బుల వల్ల మోసాలకు పాల్పడితే చట్టం తన పని తాను చేసుకెళ్తుందన్నారు.

# శ్రీ చైతన్యలో ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
నగరంలో హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ చైతన్య బాలికల రెసిడెన్సియల్ స్కూల్‌లో శనివారం ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రాంని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జెండాని ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినీలు ర్యాలీగా అనంతపురము వీధుల ంతా తిరిగి రోడ్డు భద్రత అంశాలపై అవగాహన కల్పించారు. అంతే కాకుండా రోడ్డుపై వెళ్తున్న వాహనదారులలో ఎవరైతే హెల్మెంట్, సీటు బెల్టు ధరించిన వారికి గులాబీనందించి వారికి అప్రమత్తంగా గావించారు. ఈ ప్రోగ్రాంను క్లాక్ టవర్, కలెక్టర్ ఆఫీస్ దగ్గర, ఆర్టీవో ఆఫీస్ ప్రాంగణంలో బాలికలందరూ పౌరాణిక నాటకాలలో యమధర్మ రాజు పాత్రలు, డాన్సులు, పాటలు, పిర మిడ్సుతో డ్రమ్స్, వాయిద్యాలతో భారీ ఎత్తున త మ పాత్రలు పాటలు, డాన్సుల ద్వారా అత్యంత వైభవంగా బాలికలందరూ కలిసి తమ నాటకాల నైపుణ్యాలతో రమనీయంగా కమనీయంగా ప్రజల ంద రూ ఆశ్చర్యపడేలా ఆనం దంతో తేలిపోయేలా పరవళ్లు తొక్కి పెన్నా నదిలా విద్యార్థులందరూ విన్యా సాలతో ప్రజల హృదయాలను మైమరిపిం చారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రీతిగా తమ వేషధారణలతో తమ కలా నైపుణ్యాన్ని ప్రద ర్శించారు. డిటిసి శివరాం ప్రసాద్ మాట్లాడు తూ. ..ఇలాంటి కార్యక్ర మాలని ప్రోత్సహిస్తున్నందుకు శ్రీ చైతన్య యాజ మాన్యాన్ని అభినందించారు. ర్యాలీలో వి ద్యార్థులు, ఉపాధ్యాయులు మానవ హారంగా ఏర్పడి వాహన చోదకులను ఉద్దేశించి రోడ్డు భద్రత లేని ప్రయాణం యమపురికి పయనం అని వ్యాఖ్యాని ంచి తగు జాగ్రత్తలు పాటిం చకపోతే ఎన్నో కుటుంబాలు అనాధలుగా మారు తాయని, కావున ప్రతి ఒక్కరూ రోడ్డు సేఫ్టీ పద్ధతులను అవలం భించి నూతన భావి జీవితానికి మార్గదర్శకులు కావాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సి పాల్ షమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, డీన్ సత్య నారాయణ, కో డీన్ చంద్రమోహన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


ప్రోగ్రాంని ప్రారంభిస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి


వాహనదారులను అవేర్నెస్ చేస్తున్న విద్యార్థులు

# దిశ లేని దిశా చట్టంతో ఉపయోగం శూన్యం

అనంతపురం అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త
ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తెచ్చిన దిశ లేని దిశ చట్టంతో మహిళలకు ఉపయోగం శూన్య మని నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు విజ యశ్రీరెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని 11వ డివిజన్ నందు అంబార్‌గేరి, పాతవూరులో రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత, అ నంతపురం తెదేపా ఇన్‌చార్జ్ ప్రభాకర్ చౌదరి ఆదే శాల మేరకు ఆమె మాట మంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నిత్యం పెరుగుతున్న వంట గ్యాస్, నిత్యవసర ధరలతో సతమ తమౌతున్నట్లు తమదృష్టికి తీసుకు వచ్చారన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు మహిళలపై అఘాయి త్యాలు జరుగుతూనే ఉన్నాయని, వాటి కట్టడికి ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం శోచనీయ మ న్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర అధికార ప్రతినిధి తేజశ్విని, నగరప్రధాన కార్యదర్శి జానకీ, జిల్లా మహిళలు వసుంధర, క్రిష్ణవేణి, కంటా దేవి షరీనా, మహేశ్వరి, నగర మహిళలు వెంకటలక్ష్మి, వరాలమ్మ, శంకరమ్మ, గౌసియా, రాములమ్మ, పద్మావతమ్మ, డివిన్‌లోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.


విజయశ్రీ రెడ్డి తదితరులు

# ఆలూరుకోనలో కార్తీకమాసం వేడుకలు

తాడిపత్రిరూరల్,
నవంబర్ 19 ప్రభాతవార్త
మండలంలోని ఆలూరుకోనలో శని వారం కార్తీకమాసం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం చివరి శనివారం కావడంతో పెద్దఎ త్తున భక్తులు కోనకు వెళ్లి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో కోన పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజ నేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు ఉదయమే తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామి వారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. హాజరైన భక్తులకు అన్నదాన కార ్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచ ంద్రారెడ్డి, ఆలయ ఇఒ నరసయ్య, సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం తదితరులు పాల్గొన్నారు.


శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

## జగనన్న లేఔట్లను పరిశీలించిన మండల అధికారులు

ఆత్మకూరు,
నవంబర్ 19 ప్రభాతవార్త
మండల పరిధిలోని ఆత్మకూరు ,గొరిదిండ్ల గ్రామాల్లో గల జగ నన్న కాలనీలను శనివారం తహ శీల్దార్ నాగభూషణం, యంపిడిట కొండన్న పరిశీలించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ జగ నన్న ఇల్లు నిర్మాణం వెంటనే పూ ర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.హౌసింగ్‌లో ఎటువంటి సమస్యలు లేకు ండా చర్య లు తీసు కేంటామని తెలియజేశారు.ఇళ్ల నిర్మాణాలపై లబ్ధి దారులకు అవగాహన కల్పించారు.ఇళ్ల నిర్మాణంకు అవసరమైన సిమెంట్, ఇసుక సక్ర మంగా అందుతుందాని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో యపిపి హేమలత,వైఎస్ యంపిపి నీలమ,ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి, సచివాల యం సిబ్బంది.లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.


జగనన్న లేఔట్లను పరిశీలిస్తున్న మండల అధికారులు

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరుకి ఫోర్టో మద్దతు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఒంటేరు శ్రీనివాసుల రెడ్డికి ఎన్నికల్లో ఫోర్టో సంపూర్ణ మదతునిస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మాణం చేసినట్లు ఫోర్టో చైర్మెన్ కె.హరికృష్ణ, ప్రధా న కార్యదర్శి సామల సింహాచలం, ముఖ్య సలహాదారు జి.శివానందరెడ్డి తెలిపారు. శనివారం జూమ్ ఆన్‌లైన్ ద్వారా ఫోర్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒంటేరు గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోర్టో బాగస్వామ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ హెచ్‌ఎంలకు డీడీవో అధికారులు కల్పించటడంపై హర్షం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
,ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వలనే ముస్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎంలకు కూడా డీడీవో అధికారులు కల్పించాలని ఉన్న సమస్యకు స్పందించి అధికారులు కల్పించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పిఆర్‌టియు అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.పురుషోత్తమరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎన్.రజనీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. హెచ్‌ఎంలకు డీడీవో అధికారం కల్పించినందుకు ము ఖ్యమంత్రికి, విద్యాశాఖ మంత్రికి, విద్యాశాఖ ఉన్నత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఎస్ఎస్‌బిఎన్ కళాశాల అక్రమాలపై విచారణ చేయాలి

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 19 ప్రభాతవార్త
అనంతపురం పట్టణంలోని ఎస్ ఎస్‌బిఎన్ కళాశాలలో జరిగిన అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన్న, రాష్ట్ర ఉపా ధ్యక్షులు అబ్దుల్ ఆలం ఆధ్వర్య ంలో శనివారం విజయవాడలోని కళాశాల విద్యాశాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తక్షణమే అవినీతికి పాల్పడిన అధికారులను పాలకమండలి నుంచి తొలగిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఏ నాయకులు ప్రతిభా భారతి, రుక్మిణి, రజియా, మహేష్, పవన్, మంజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఏఐఎస్ఏ నాయకులు

## గ్రామ ప్రజలు ఆనారోగ్యం బారిన పడకుండా చర్యలు పంచాయితీ కార్యదర్శి నరసింహరెడ్డి

అనంతపురం రూరల్,
నవంబర్ 19 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామ ప్రజలు ఆనారోగ్యం బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవడం జరు గుతుందని పంచాయితీ కార్య దర్శి నరసింహరెడ్డి తెలిపారు. అ నంత రూరల్ మండలం కందు కూరు పంచాయితీలో దోమల ని వారణ కోసం పాగింగ్ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పంచాయితీలో నివాసించే ప్రజలు డెంగ్యూ, మలేరియా ,టైఫాయిడ్ లాంటి రోగాల బారిన పడకుండా వారి ఆరోగ్య రక్షణ పంచాయితీ బాధ్యత అనే సంకల్పంతో గ్రామ ప్రజలకు దోమలు కుట్టకుండా దొమల నివారణ కోసం గ్రామ మొత్తం పాగింగ్ నిర్వహించడం జరిగింద న్నారు. అదే విధంగా గ్రామ ప్రజలు ఆరోగ్యశాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటించి ఆరోగ్యాలలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు,పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


జంగాలపల్లిలో పాగింగ్ చేస్తున్న దృశ్యం

## బీపీఈడీ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
ఏపి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు మూడేళ్ల సర్వీస్ పూర్తి చేసి 2022-23 నుండి 2023-24 విద్యా సంవత్సరంలో బీపీఈడీ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు అనంతపురం ఇన్‌చార్జ్ డీఈవో యం.వెంకటక్రిష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వ్యాయామ ఉపాధ్యాయులు ఈనెల 23వ తేదీ లోపు దరఖాస్తులు అందజేయాలని, దరఖాస్తులను సంబంధిత హెచ్‌ఎం, డీవైఈవో ద్వారా అనంతపురం డీఈవో ఆఫీస్‌లో అందజేయా లన్నారు. గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించబడవు అన్నారు.

## జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 19 ప్రభాతవార్త
నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బిఎ సెకెండియర్ చదువుతున్న కె.భావన, పవన్ తేజ్‌లు ఈనెల 23వ తేదీ నుంచి డిసెంబర్ 10వ తేదీ వర కు జరుగుతున్న జాయితీస్థాయి సదస్సుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సి పాల్ దివాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆ ఇద్దరి విద్యార్థులను ప్రిన్సిపాల్ అభినం దించారు. 14 రోజుల్లో 14 అంశాలపై 14 జిల్లాల్లో పర్యటిస్తూ సైకిల్ ర్యాలీ ౖ వెళ్తూ అనేక అంశాలపై అక్కడ వున్న సమాజంలో, ప్రజలలో మానవ అక్రమ రవాణా, వలసలు, విద్య ఆవశ్యకత, ఆర్థిక అభివృద్ధి, మానవ హక్కు లు, తదితర అంశాలపై అవగాహన కల్పించాలని, సైకిల్ ర్యాలీలో జాగ్రత్తగా పాల్గొని మన కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ విద్యా ర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జయ లక్ష్మి, హిందీ అధ్యాపకులు నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో అన్నీ రకాల మౌళిక సదుపాయాలు కల్పిస్తాం - అధికారులు,ప్రజాప్రతినిధులు

అనంతపురం రూరల్,
నవంబర్ 19 ప్రభాతవార్త:
అనంత రూరల్ మండల పరి ధిలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ లో అన్నీ రకాల మౌళిక సదు పాయాలు కల్పించడం జరు గుతు ందని ఎంపిపి గుజ్జల వరల క్ష్మి,వై ఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి, జెడ్పీటిసి చంద్రకుమార్,ఎంపిడిఓ బాబా ఫక్రుద్దీన్,హౌసింగ్ ఏఈ పవన్, మండల అధికారులు తెలిపారు .శనివారం అనంత రూరల్ మండలం ఉప్ప రపల్లి గ్రామ పంచాయితీలో గల జగనన్న కాలనీలో మండల స్థాయి అధి కా రులు,ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో హౌసింగ్ అధికారులతో కలసి హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా లబ్ధిదా రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ లబ్ది దారులు నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలు లేక ఇబ్బ ందులు పడడం జరుగుతుందని కావున ఇక్కడ అన్నీ సదుపాయాలు కల్పిం చాలని కోరాడ డంతో తప్పకుండా జగనన్న కాలనీలలో అన్నీ రకాల మౌళిక సదుపా యాల ను కల్పించి లబ్దిదారులకు ఎటు వంటీ ఇబ్బందులు కలుగకు ండా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో జెఈ శ్రీనివాసరెడ్డి విద్యు త్‌శాఖ అధికారి సోమశేఖర్, హౌసింగ్ ఏఈ పవన్, ఎంపిటీసి కేపి సోమశేఖ ర్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ నాగేంద్ర,గుజ్జల ఈశ్వరయ్య,సచివాలయ సిబ్బంది, వలంటరీలు తదితరులు పాల్గొన్నారు.


లబ్దిదారులతో మాట్లాడుతున్న అధికారులు,ప్రజాప్రతినిధులు

## పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులతో జడ్జి సమావేశం

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 19 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా జడ్జి జి.శ్రీ నివాస్ ఛాంబర్‌లో శనివారం అనంతపురం, శ్రీ సత్యసాయి జి ల్లాల పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశమయ్యారు. కలెక్టర్లు నాగలక్ష్మి, బసంత్‌కుమార్, ఎస్పీ లు డా.కె.ఫక్కీరప్ప, రాహుల్‌దే వ్ సింగ్, డిప్యూటీ ఎక్సైజ్ కమీషనర్ శ్రీలత, శ్రీ సత్యసాయి జిల్లా ఈఎస్ రవికుమార్ తదితరులు సమావేశమై ఎన్‌డిపిఎస్ కేసుల్లో సీజ్ చేసిన సరుకు నిల్వ, డిస్పోజల్‌పై చర్చించి విధి విధానాలు రూపొందించారు.


మాట్లాడుతున్న జిల్లా జడ్జి జి.శ్రీనివాస్

## గ్రంథాలయలు విజ్ఞానానికి నిలయాలు

బుక్కరాయసముద్రం నవంబర్ 19 ప్రభాతవార్త
గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని బుక్కరాయసముద్రం మేజర్ సర్పంచు పార్వతి అన్నారు.శనివారం గ్రంథాలయాలు ముగింపు సందర్బంగ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సంద ర్భంగ వారు మాట్లడుతు నేటి బాలలే రేపటి పౌరులు గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు తప్పని సరిగా వినియోగించు కోవాలన్నా రు.అనంతరం ప్రదా నోఉ పాధ్యాయులు పాల్గొని ప్రసంగిస్తూ విద్యా ర్థులు సెల్‌ఫోన్‌వాడకం తగ్గించి పాఠ్యపుస్తకాలతోపాటు గ్రంథాలయంలో వివిద రకాల పుస్తకాలను విరివిగా చదివి విజ్ఞానాన్ని పెంపొంది ంచుకోవాన్నా రు.అనంతరం గ్రంథాలయ అధికారి విజయభాస్కర్ మాట్లడుతు వారోత్సవా ల ముఖ్యఉద్దేశం గ్రంథాల యంలో ప్రజలకు చేరువుగా తీసుకెళ్ళడమే ముఖ్య ఉద్దేశ్యం గ్రంథాల యాలను ప్రతి ఒక్కరు వినియోగిం చుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలు విద్యార్థులు తదితిరులు పాల్గొన్నారు.


గ్రంథాలయ వారోత్స వాల్లో పాల్గొన్న విద్యార్థులు

## సూక్ష్మసేద్య ఫిట్టర్లకు క్షేత్ర స్థాయి మెళకువలపై శిక్షణ

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 19 ప్రభాతవార్త
జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఫిరోజ్ ఖాన్ ఆధ్వర్యంలో శని వారం నగరంలోని ఉద్యాన భవన్‌లోని ఉద్యాన శిక్షణ కేం ద్రంలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి పథకం క్రింద సూక్ష్మ సేద్య ఫిట్ట ర్లకు క్షేత్ర స్థాయి మెళకువల పై అవగా హన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నెటాఫిం మైక్రో ఇరిగేషన్ కంపెనీ ఆగ్రనామిస్ట్ రమణారెడ్డిడ్రిప్ పరికరాల అమరికలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, యాసిడ్ ట్రీట్మెంట్ చేసే విధానంలో మెళకువలను తెలియజేశారు. మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ శివ శంకర్‌రెడ్డి, ఉద్యాన అధికారి రత్నకుమార్, జిల్లా ఉద్యాన అధికారి రఘు నా థరెడ్డిలు కూడా ఫిట్టర్లకు అవగాహన కల్పించారు.


శిక్షణ ఇస్తున్న అధికారులు

# రెవిన్యూ,విద్య,అంగన్‌వాడి,రస్తా,డ్వాక్రా సమస్యలపై సర్వసభ్య సమావేశంలో వాడివేడిగా చర్చ

### ప్రజల సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు - సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం,స్వపక్షంలో విపక్ష సభ్యులా సమస్యలపై ప్రశ్నించిన అధికార పార్టీ ప్రజాప్రతినిధులు.

అనంతపురం రూరల్, నవంబర్ 19 ప్రభాతవార్త:
అనంతరూరల్‌మండలంలో శనివారం ఎంపిపివరలక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో రెవిన్యూ,విద్య,అంగన్‌వాడి,రస్తా,డ్వాక్రా సమస్యల పై వాడివేడిగా చర్చ కొనసాగడంతో రూరల్ మండల ప్రజాప్రతినిధులు స మస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలం చెందడంతో పాటు ప్రజ ల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందని వారు వివిధ శాఖల అధికారులను నీలదీయడం జరిగింది. రూరల్ గ్రామాలల్లోని ప్రజ లు అనేక సమస్యలతో సతమతవుతుంటే అధికారుల నుంచి ఎటువంటి స్పం దన రాకపోగ ప్రజల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగు తుం ది.అదే విధంగా ఇంటీ స్థలాలు ఉండి వాటీకి పోజీషన్ పత్రాలు లేక ప్రభు త్వం నుంచి మంజూరైన గృహ నిర్మాణాలు కట్టుకోవడానికి ఇబ్బందులు ప డుతున్న రెవిన్యూ అధికారులు మాత్రం ఇంటీ స్థలాలకు పోజీషన్ పత్రాలు అందించకుండా నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని,మన్నీల గ్రామంలోని ప్ర భుత్వ పాఠశాలలో పని చేసి ఉపాధ్యాయుడు తాగి పాఠశాలకు రావడం జరు గుతున్న ఎంఈఓ ఎటువంటీ చర్యలు తీసుకుకోవడం లేదని డ్వాక్రా సంఘాల నుంచి యానిమేటర్స్ డబ్బులు వసూలు చేస్తున్న ఏపిఎం వాటీని నివరిం చ డంలో విఫలం చెందారని సమావేశంలో ప్రజాప్రతినిధులు స్వపక్షంలో విప క్ష సభ్యులా నిలదీయంతో అధికారులు బితరాపోయారు. చిన్నంపల్లి పంచా యితీకి హద్దులు ఏర్పాటు చేసి పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ సర్పంచ్ శివశంకర్ అధికారులను కోరారు.ప్రజల సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకని సభ్యులు అధికా రులను నిలదీశారు.అదే విధంగారెవిన్యూ శాఖ అధికారులు సామాన్య ప్రజల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు డబ్బులు ఇస్తున్న వారికి సకల మర్యా దులు చేస్తు ప్రభుత్వ స్థలాలను దారాదత్తం చేయడం జరుగుతుందని నిలదీ చారు.అదే విధంగా గతంలో టిడిపి నాయకులు ప్రభుత్వ స్థలాలు అక్రమిం చుకోవడం జరిగిందని వాటిపై విచారణ చేసి అక్రమణనకు గురైయిన భూము లను స్వాధినం చేసుకోవాలని రెవిన్యూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన వారి నుంచి ఇంత వరకు ఎటువంటి స్పందన రావడం లేదన్నారు. రూరల్ గ్రామాల్లో అనేక చోట్ల రస్తా స్థలాలు అక్రమించుకుని కటుకున్న వారి పై ఎటువంటీ చర్యలు తీసుకోకుండా రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరించడం జరుగుతుందని ప్రజాప్రతినిధులు వీటిపై వాడివేడిగా చర్చించారు.


అధికారులతో వాదిస్తున్న చిన్నంపల్లి సర్పంచ్.


సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు,అధికారులు

# ప్రజల సమస్యలు పరిష్కరించని సమావేశాలు ఎందుకు

### సర్పంచులు,ఎంపిటీసిలు నిలదీత - ప్రజాసమస్యలు పరిష్కారానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలి - ఎంపిపి,వైఎస్ ఎంపిపిలు,జెడ్పీటిసి.

అనంతపురం రూరల్,నవంబర్19ప్రభాతవార్త:
అనంత రూరల్ మండలంలోని ప్రజల సమస్యలు పరిష్కరించని సమా వేశాలు ఎందుకు నిర్వహించాలని సర్పంచులు,ఎంపిటీసిలు నిలదీశారు. ప్ర జా సమస్యలు పరిష్కారానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని ఎంపిపి గుజ్జల వరలక్ష్మి,వైఎస్ ఎంపిపిలు బాలాజీ,చియ్యేడు కృష్ణారెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ సుబ్బారెడ్డి,జెడ్పీటిసి చంద్రకుమార్ తెలి పారు. శనివారం అనంత రూరల్ మండలం సర్వసభ్య సమావేశం ఎంపిపి వరలక్ష్మి అధ్యక్షతన ఎంపిడిఓ బాబా ఫక్రుద్దీన్ నిర్వహించారు.పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం జగన్ అనేక సంక్షేమ పథకాలను తీసుకవచ్చి వాటీని పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి వలంటరీ ద్వారా అందించడం జరుగు తుందన్నారు.చిన్నారుల చదువుల కోసం నాడు నేడు తీసుకవచ్చి ప్రభుత్వ పాఠశాలలను ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.అదే విధంగా చిన్నా రుల కోసం అమ్మఒడి,అక్కా చెల్లెమ్మలకు చేయూత,రైతుల సంక్షేమం కోసం ఆర్‌బికేలు, రాష్ట్రంలోని 30లక్షల ఇంటీ పట్టాలను అందించిన ఘనత ప్రభు త్వానికే దక్కుతుందన్నారు.ప్రభుత్వం వచ్చిన 38 నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామిని నేర్వాచడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు గ్రామా లను అభివృద్ధి చేయకుండా కేవలం కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేశా యని కాని అలాంటీ తీరు తమ ప్రభుత్వం కాదన్నారు.రైతుల సంక్షేమం కోస ం ప్రభుత్వం ఎంతో పాటుపడు తుం దన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పిఏబిఆర్ నుంచి మండలంలోని అన్ని చెరు వులకు సాగునీరు తీసుకవస్తామన్నారు.మండలంలోని ప్రజాప్రతి నిధులు సచి వాలయ ఉద్యోగులను కలుపుకుని పనిచేసి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలన్నారు.అధికారుల ఆదాయ వనరులపై దృష్టి పెట్టి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమావేశం అనంతరం ఆలమూరు వైకాపా నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఈఓ ఆర్‌డి అలీవేలమ్మ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి గుజ్జల వరలక్ష్మి.


అధికారులతో వాదిస్తున్న మన్నీల సర్పంచ్ త్రీలోక్‌నాథ్.

# గిరిజన గురుకుల పాఠశాలల్లో 150 మంది విద్యార్థులకు సోకిన కంటి వైరస్

### - హస్టల్‌ను పరిశీలించిన సత్యసాయి జల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ మురళి
### - హస్టల్ ముందు ఆందోళన చేపట్టిన ఎఐఎస్ఎఫ్ నాయకులు

కదిరి టౌన్, నవంబర్ 19, ప్రభాతవార్త : కదిరి పట్టణంలోని కుటాగుళ్ళ రైల్వే గేటు వద్ద నున్న ఏపిటిడబ్ల్యుఆర్ఎస్(మైనార్టీ బాలుర హస్టల్)లో విద్యాభ్యాసం చేస్తున్న 150 మంది విద్యార్థులకు కళ్లకు వైరస్‌తోపాటు తీవ్ర జ్వరం సోకి తీవ్ర అస్వస్థకు గురయ్యారు. గత 3 రోజుల నుంచి ఈ హస్టల్ లో ఉంటున్న విద్యార్థులు ఎక్కువ శాతం ఈ వైరస్ చిన్నారులకు రావడంతో వారందరిని ఒకే రూంలో బంధించి గడియ పెట్టినట్లు శనివారం బాధిత విద్యార్థులందరూ వాపోయారు. మిగతా విద్యార్థులకు వైరస్ సోకకూడదని ఒ రూంలో పెట్టడం జరిగిందని ప్రిన్సిపాల్ వెంకటరమణ నాయక్ తెలిపారు. విషయం తెలుసుకున్న సత్యసాయి జిల్లా ఎఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు నల్లజోడు పవన్, జిల్లా సహాయ కార్యదర్శి ఉపేంద్ర హస్టల్ వద్ద తీవ్ర ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ రెగ్యులర్‌గా విధులు నిర్వహిం చాల్సిన వార్డెన్‌ను జిల్లా అధికారులు నియమించలేదని గోరంట్ల వార్డెన్‌ను ఇన్‌చార్జ్‌గా నియమించడంతో ఈ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వార్డె న్, ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చే సి విద్యార్థులకు మెరుగైన చికిత్సను అందించాలని డిమా ండ్ చేశ్ారు. విషయం తెలు సుకున్న సత్య సాయి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ కన్వీనర్ మురళీ శ్రీని వాస్ హస్టల్‌ను తనిఖీ చేశారు. విద్యార్థుల పట్ల హస్టల్ సిబ్బ ంది వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్య క్తం చేశారు. ఆయన హుటా హుటిన స్పందించి 108 ద్వా రా కదిరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్య చికిత్సలు చేయించారు. కాగా విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు వైద్యశాల వద్దకు చేరుకుని ప్రిన్సిపాల్, వార్డెన్లపై మండి పడ్డారు.


ఏరియా వైద్య శాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

# ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

కదిరి, నవంబర్ 19, ప్రభాతవార్త : జాతీయ గ్రంథాలయ వారోత్స వాల సందర్భంగా కదిరి లైబ్రరిలో శనివారం గ్రంథాలయ ఉత్స వాలను లైబ్రేరియన్ ఇబ్రహీం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విద్యార్థులకు కౌన్సిలర్ షబ్బీర్, హెచ్‌ఎం ప్రభాకర్, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, భాస్కర్‌లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాల యాలను ప్రతి ఒక్కరు సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపు నిచ్చారు.


గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

